క్లుప్తంగా

26న దివ్యాంగుల జాబ్‌మేళా

లింగాల: దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక మండల కమిటీ ఆధ్వర్యంలో 26న మండల కేంద్రంలో నిరుద్యోగ దివ్యాంగుల జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, మండల అధ్యక్షుడు జబ్బార్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఐడీఈఏ ఆధ్వర్యంలో దివ్యాంగులకు స్వయం ఉపాధి, ఉద్యోగావకాశాలు తదితర వాటిలో లబ్ధిపొందేందుకు జాబ్‌మేళాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 11 గంటలకు రామాలయం ఆవరణలో ప్రారంభమవుతుందని, మండలంలోని దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్‌తో సహా హాజరై సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఊర్కొండ ఎస్‌ఐగా లెనిన్

ఊర్కొండ: మండలం ఎస్‌ఐగా లెనిన్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు ఎస్‌ఐగా ఉన్న నరేష్ జోగుళాంబ గద్వాల జిల్లాకు వెళ్లగా జడ్చర్లలో విధులు నిర్వహిస్తున్న లెనిన్ బదిలీపై వచ్చారు.

11కేవీ విద్యుత్ లైన్ తొలగించాలి

కొల్లాపూర్: మండలంలోని రామాపురం నివాస గృహాల మధ్య ఉన్న 11 కేవీ విద్యుత్ లైన్ తొలగించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాముయాదవ్ ఏఈ రాకేష్‌రెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు. రెండు రోజుల క్రితం గ్రామంలోని రాజారెడ్డి కాలనీలో వైర్ తెగి రోడ్డుపై పడిందన్నారు. స్థానికులు గమనించడంతో ఎటువంటి ప్రమాదం కాలేదన్నారు. గతంలో కూడా రెండుసార్లు ఇదే పరిస్థితి ఎదురైందన్నారు. అధికారులు స్పందించి లైన్‌ను మార్చాలని కోరారు.

ఏఈగా జానకీరామ్ నాయక్ బాధ్యతలు

చారకొండ: మండలం ట్రాన్స్‌కో ఏఈగా జానకీరామ్ నాయక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ఉద్యోగాల్లో ఎంపికైనట్లు తెలిపారు. మండలంలో విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.

పండ్లతోటల సాగుకు ప్రోత్సాహం

చారకొండ: పండ్ల తోటల సాగుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, ఇందుకు అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని ఎంపీడీఓ జయసుధ అన్నారు. మండల కేంద్రంలో రైతువేదికలో సోమవారం వ్యవసాయ శాఖ, ఉపాధి హామీ, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో రైతులకు పండ్లతోటల పెంపకంపై అవగాహన కల్పించాలన్నారు. కమ్యూనిటీ ఇంకుడు గుంతల నిర్మాణం, హరితహారంపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేష్, ఏఓ చిన్న హుస్సేన్, ఏపీఎం బాలచందర్, ఏపీఓ లక్ష్మయ్య ఉన్నారు.

రాజ్యాధికారమే లక్ష్యం

తాడూరు: బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా బీఎస్పీ పనిచేస్తుందని నాయకులు అన్నారు. సోమవారం మండలంలోని ఇంద్రకల్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. బీఎస్పీతోనే బడుగుల అభ్యున్నతి సాధ్యమన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రజావ్యతిరేఖ విధానాలను అవలంభిస్తూ ప్రశ్నించిన వారిపై కేసులు నమోదు చేయడం దుర్మార్గం అన్నారు. కార్యకర్తలంతా ఐక్యంగా ఉండి అధికారమే లక్ష్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కొత్తపల్లి కుమార్, పృథ్వీరాజ్, నాగన్న, వెంకటయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

తోటల పెంపకానికి దరఖాస్తులు

ఊర్కొండ: ఉపాధి హామీ పథకం కింద 2023–24 సంవత్సరంలో పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీఓ ప్రభాకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5 ఎకరాల లోపు ఉన్న పట్టాదారులు ఉపాధి జాబ్ కార్డుదారులు, బోరుబావి ఉన్నవారు అర్హులని తెలిపారు.

యువత క్రీడల్లో రాణించాలి

వెల్దండ: యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయిలో ప్రతిభ కనబర్చాలని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పోతేపల్లి నిర్వహించిన క్రికెట్ విజేతలకు మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్, జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్‌తో కలిసి బహుమతులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను వెలికి తీసేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ

కోడేరు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విదార్థులకు ప్రభుత్వం అందించిన ఉచిత నోటు పుస్తకలను ఆయా పాఠశాలకు పంపిణీ చేస్తున్నట్లు కాంప్లెక్స్ హెచ్ఎం కృష్ణయ్య తెలిపారు. మండలానికి మొత్తం 17వేల నోటు పుస్తకాలు వచ్చాయన్నారు. అనంతరం ఆయా పాఠశాలలకు పంపిణీ చేశారు.

వర్షం కోసం వరదపాశం

అమ్రాబాద్: వర్షాలు పెద్దగా కురువడం లేదని వరుణుడు కరుణించాలని మండలంలోని మాధవానిపల్లికి చెందిన హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం గ్రామంలో తిరిగి నీళ్ల చల్లుకుంటూ సమీపంలోని బండపై వరద పాశం పంపిణీ చేశారు.

వీఆర్‌ఏల సంబరాలు

లింగాల: తమ సమస్యలపై స్పందించిన ప్రభుత్వం పే స్కేల్ జీవోను విడుదల చేయడాన్ని హర్షిస్తూ సోమవారం మండల వీఆర్‌ఏల జేఏసీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.
పెంట్లవెల్లి: మండల కేంద్రంలో వీఆర్‌ఏలు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో వెంకటయ్య, కుర్మయ్య, రాజు, వెంకటేశ్వర్లు జ్ఞానేశ్వర్, కోటేశ్వరి, వెంకటమ్మ పాల్గొన్నారు.
అచ్చంపేట రూరల్: వీఆర్‌ఏల క్రమబద్ధీకరణకు సంబంధించి ఉత్తర్వులు వెలువడడంతో వీఆర్‌ఏలు ఆనందం వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పరమేష్, మహేష్‌చారి, అంజనేయులు, సాజిద్, రాములు, మత్రు, శోభ పాల్గొన్నారు.
కొల్లాపూర్: వీఆర్‌ఏలు పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో కేక్ కట్‌చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కొనియాడుతూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాగరాజుయాదవ్, భాస్కర్, దుర్గ, స్వామి, వెంకటస్వామి, స్వరూప తదితరులున్నారు.


అచ్చంపేటలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న వీఆర్‌ఏలు


లింగాలలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న వీఆర్‌ఏలు


పెంట్లవెల్లిలో..

నాణ్యత ప్రమాణాలు పాటించాలి

అచ్చంపేట: మున్సిపల్ భవన నిర్మాణంతో పాటు సీసీరోడ్లు, డ్రెయినేజీ పనుల్లో నాణ్యత పాటించాలని మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహగౌడ్ సూచించారు. సోమవారం రూ.3.50కోట్లతో చేపడుతున్న మున్సిపల్ భవన పనులు పర్యవేక్షించారు.

పీఆర్సీ కమిటీ నియమించాలి

కందనూలు: కొత్త పీఆర్సీ కమిటీని నియమించడంతో పాటు మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్.రాముడు నాయక్ సోమవారం ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 13 జిల్లాల్లో ఆగిపోయిన స్పౌజ్ బదిలీలు చేపట్టాలని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా మారిన సీపీఎస్‌ను తొలగించి ఓపిఎస్‌ను పునరుద్ధించాలని డిమాండ్ చేశారు.

బాలలను పనిలో పెట్టుకుంటే చర్యలు

కోడేరు: బాలలను పనిలో పెట్టుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా లేబర్ అధికారి అబ్దుల్ సెఫియొద్దీన్ హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలోని కిరాణా షాపులను, హోటళ్లను అయన సిబ్బందితో తనిఖీ చేశారు. తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలలకు పంపిచాలన్నారు.

రామాపురంలో గడపగడపకు కమలం

కొల్లాపూర్ రూరల్: మండలంలోని రామాపురంలో బీజేపీ నాయకులు గడప గడపకు కమలం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో తిరుగూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వ్యత్యాసం గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సాయికృష్ణగౌడ్, నాయకులు ఉన్నారు.

ప్రజాభేరిని విజయవంతం చేయండి

కొల్లాపూర్: పట్టణంలో నిర్వహించే పాలమూరు ప్రజాభేరి బహిరంగసభను విజయవంతం చేయాలని నాయకులు కోరారు. సోమవారం కాంగ్రెస్ నాయకులు విలేకరులతో మాట్లాడారు. 30న పాలమూరు ప్రజాభేరి సభకు ప్రియాంకగాంధీ హాజరవుతారని తెలిపారు. 1982లో కొల్లాపూర్‌కు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వచ్చారని, 40 ఏళ్ల తర్వాత ఆమె మనువరాలు ప్రియాంకగాంధీ రాబోతున్నారన్నారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు. సమావేశంలో జగదీశ్వరుడు, రాముయాదవ్, పరశురాంనాయుడు, కాంతారావు, రాము, నాగన్న, రాజేష్, మహిమూద్ తదితరులున్నారు.

సంస్మరణ సభను జయప్రదం చేయండి

మన్ననూర్: అచ్చంపేటలోని టీఎన్‌జీఓ భవనంలో ఈ నెల 26న నిర్వహించే నామాల బాలస్వామి సంస్మరణ సభను జయప్రదం చేయాలని జిల్లా కన్వీనర్ లక్ష్మీనారాయణ సోమవారం ప్రకటనలో పిలుపునిచ్చారు. మృత వీరుల సంస్మరణ రోజును పురస్కరించుకుని వనపర్తి జిల్లా కల్వకోలులో అగ్రవర్ణాల అహంకార జ్వాలలకు గురై సజీవ దహనమైన నామాల బాలస్వామి సంస్మరణ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

జిల్లా అధ్యక్షుడికి సన్మానం

వెల్దండ: పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన రేవంత్‌రెడ్డిని సోమవారం ఎంపీడీఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈయన మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఉద్యోగ సమస్యలపై న్యాయమైన డిమాండ్లపై పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ సునీత, సూపరింటెండెంట్ మోహన్‌లాల్, ఫయాజ్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల స్థితిగతులపై ఫిర్యాదు

కందనూలు : ప్రభుత్వ ఆస్పత్రుల స్థితిగతులపై సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శివాజీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న సమయంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు సమయానికి రావడం లేదన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో కనీస సౌకర్యాలు లేవన్నారు. ప్రధాన ఆస్పత్రిలో సైతం స్కానింగ్ వారంలో ఒకే రోజు తీయడం వలన బాలింతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకోని రోజూ స్కానింగ్ తీయాలన్నారు.

సన్నాహక సభకు తరలిరండి

కొల్లాపూర్: మాదిగల విశ్వరూప మహాసభ నిర్వహణ కోసం ఈనెల 30న జిల్లా కేంద్రంలో సన్నాహక సమావేశం ఏర్పాటుచేసినట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు వెల్లడించారు. సోమవారం కేఎల్ఐ అతిథిగృహంలో మాట్లాడారు. సన్నాహక సమావేశానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరవుతారని తెలిపారు. నాయకులు విధిగా హాజరుకావాలని కోరారు. సమావేశంలో శ్రీనివాసులు, లక్ష్మణ్, వెంకటేష్, బిచ్చయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.
ఊర్కొండ: వర్గీకరణ ఆశయ సాధనకు తలపెట్టిన విశ్వరూప మహాసభలను కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జ్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సమావేశం నిర్వహించారు.


మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నేడు కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

బల్మూర్: మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్న వారికి మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ దేవన్న సోమవారం ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు హాజరుకావాలని సూచించారు. ఇంటర్వ్యూలు 11:30 నుంచి ఆయా బ్యాంకుల వారీగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

లింగాల: మైనార్టీ రుణాల కోసం దరకాస్తు చేసుకున్న వారికి మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ గీతాంజలి సోమవారం తెలిపారు. ఎస్‌బీఐ లింగాల, కార్పమాల పీఎస్‌బీ, ఏపీజీవీబీ తుమ్మన్‌పేట అధికారుల సమక్షంలో ఉదయం 11 గంటలకు ఇంటర్వ్యూలు ప్రారంభమవుతాయని తెలిపారు. దరఖాస్తుదారులు ఆధార్, ఇతర ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని ఎంపీడీఓ కోరారు.

రజకులందరికీ రూ.లక్ష ఇవ్వాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి రజకుడికి రూ.లక్ష సాయాన్ని అందించాలని రజక వృత్తిదారుల సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. జిల్లాలో కొత్తగా మంజూరైన మాడ్రన్ ధోబీఘాట్‌కు రూ.2 కోట్లు నిధులు విడుదల చేసినా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే ధోబీ ఘాట్ వద్ద చెత్తను తొలగించాలని, కొత్త ధోబీ ఘాట్లకు ఎకరా భూమిని కేటాయించాలని, ఉచిత విద్యుత్ మీటర్లను ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో శివ, దినేష్, శేఖర్, నర్సింహ, మల్లేష్, సింగరాజు, శ్రీను, నాగరాజు, అంజనేయులు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.


అదనపుకలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఇబ్బందులు కలగకుండా పనులు


పాఠశాల ఆవరణలో పనుల వివరాలు తెలుసుకుంటున్న సీఈఓ ఉష

తాడూరు: విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఇబ్బందులు కలగకుండా పాఠశాల నిర్మాణ పనులను చేపట్టాలని జెడ్పీ సీఈఓ ఉష సూచించారు. మండలంలోని మేడిపూర్ గ్రామాన్ని సీఈఓ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. మన ఊరు–మన బడి పథకం ద్వారా పాఠశాల ఆవరణలో నిర్మిస్తున్న డైనింగ్ హాల్, వంటగది పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు ప్రతి రోజు మెనూ ప్రకారం అందించాలన్నారు. అనంతరం పంచాయతీ రికార్డులను పరిశీలించి ప్రజల నుంచి వచ్చే పన్నుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వంద శాతం పన్నులను వసూలు చేయాలని ఎంపీడీఓ గంగమోహన్, కార్యదర్శి సుధాకర్‌కు సూచించారు.

ప్రతి ట్రాన్స్‌జెండర్‌కు ఓటు హక్కు

నాగర్‌కర్నూల్: ప్రతి ట్రాన్స్‌జెండర్ ఓటు హక్కు కలిగి ఉండాలని ఎన్నికల తహసీల్దార్ జాకీర్‌అలీ అన్నారు. ఐడీఓసీ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈవీఎం ఓటింగ్ అవగాహన కేంద్రంలో సోమవారం ఈవీఎంపై 15 మంది ట్రాన్స్‌జెండర్లకు అవగాహన కల్పించారు. రాజ్యాంగం ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిందని, ఈ అవకాశాన్ని జిల్లాలోని ట్రాన్స్‌జెండర్‌లు తమ నియోజకవర్గాల్లోని మండలాల్లో నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రఘు, సోహి, సింధు, కుమారి, కృష్ణవేణి, రామ లక్ష్మమ్మ, చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.


ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు


కొల్లాపూర్‌లో కేక్ కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

చారకొండ: మండల కేంద్రంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పార్టీ నాయకులు కేక్ తినిపించుకున్నారు.
కల్వకుర్తి టౌన్: పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లను ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పంపిణీ చేశారు.
వెల్దండ: మండల కేంద్రంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పార్టీ కార్యాకర్తలతో కలసి కేక్‌కట్ చేశారు. పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలకు మూడు ఫ్యాన్లను మున్సిపల్ చైర్మన్ సత్యం వితరణ చేశారు. పట్టణంలోని అనాథలైన ఇద్దరు పిల్లల చదువు బాధ్యతను తాను తీసుకుంటానని తెలిపారు.
ఉప్పునుంతల: మండల కేంద్రంలో సోమవారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.
కొల్లాపూర్: పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్‌ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.
పెంట్లవెల్లి: మండల కేంద్రంలో మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు.
బల్మూర్: మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకను మండల కేంద్రంలో జీబీఆర్ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.


ఉప్పునుంతలలో..

నిధుల మంజూరుపై హర్షం

కొల్లాపూర్: పట్టణంలో ఖాదర్‌బాషా దర్గాకు వెళ్లే రోడ్డు కోసం రూ.కోటి నిధులు మంజూరు చేయించినందుకు ముస్లిం నాయకులు ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. మండల కోఆప్షన్ సభ్యుడు హరూన్‌పాషా, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు రుక్మద్దీన్, అహ్మద్‌ఘోరీలు సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మైనార్టీల సంక్షేమానికి ఎమ్మెల్యే సహకరిస్తున్నారని తెలిపారు. నిధులతో షెడ్డు నిర్మాణం, ఈద్గా విస్తరణ పనులు చేపట్టారన్నారు. సమావేశంలో అజ్మత్, కలీమ్, ఖయ్యూం తదితరులున్నారు.


మాట్లాడుతున్న నాయకులు


ఎమ్మెల్యేకు వినతిని అందజేస్తున్న అతిథి అధ్యాపక సంఘం నాయకులు

కల్వకుర్తి టౌన్: ఇంటర్ విద్యలో భాగంగా అతిథి అధ్యాపకులను కొనసాగించాలని కోరుతూ సంఘం నాయకులు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు వినతిని అందజేశారు. సోమవారం పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యేకు వీరితో పాటుగా కస్తూర్బా గాంధీ విద్యాలయం ఉపాధ్యాయులు వినతిని అందజేశారు.

ఎమ్మెల్యేకు వినతులు

హైకోర్టు అతిథి అధ్యాపకులను కొనసాగించాలని ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే అమలు చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వినతిలో కోరారు. పట్టణంలోని కస్తూర్బా విద్యాలయం కొన్నేళ్లుగా ప్రహరీ లేకపోవటంతో చాలా సమస్యలు వస్తున్నాయని పాఠశాల ఎస్ఓ రమాదేవి వినతిని పాఠశాల ఉపాధ్యాయురాలతో కలిసి ఎమ్మెల్యేకు అందజేశారు. విషసర్పాలతో పాటుగా, జంతువులు పాఠశాల కంపౌండ్‌లోకి వస్తున్నాయని తెలిపారు. వినతులను స్వీకరించిన ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీఇచ్చారు.

గిరిజనబంధు ఇవ్వాలి

అచ్చంపేట రూరల్: రాష్ట్రంలో సుమారు 60లక్షల మంది జనాభా కలిగిన గిరిజనులకు గిరిజన బంధు ఇవ్వాలని గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు శంకర్‌నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పోడు భూములకు పట్టాలు ఇచ్చి రైతుబంధు ఇవ్వాలని కోరారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధనే ధ్యేయం

కల్వకుర్తిరూరల్: ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన కోసం మంగళవారం పట్టణంలో నిర్వహించే సన్నాహక సమావేశాన్ని పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని సోమవారం నాయకులు కోరారు. ప్రభుత్వం 2014 ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి పేద ఆర్యవైశ్యులకు సహకారం అందిస్తామని ఇచ్చిన హామీ కాలేదని తెలిపారు.

ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం

చారకొండ: ప్రతి ఇంటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు వివరించాలని డీసీసీ అధ్యక్షుడు వంశీకృష్ణ తెలిపారు. మండలంలోని తిమ్మాయిపల్లి, తుర్కలపల్లి, శాంతిగూడెంలో హాథ్‌సే హాథ్ జోడో అభియాన్ యాత్రను చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులు, ప్రస్తుత ప్రభుత్వ పనితీరుపై వివరించారు. తిమ్మాయిపల్లి, చారకొండలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలయ్యే వాటిని ప్రజలకు వివరించారు. ప్రజలు పార్టీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో వెంకట్‌గౌడ్, పండిత్‌రావు, భీముడునాయక్, బాల్‌రాంగౌడ్, జైపాల్, కొండల్ రావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు మరమ్మతు చేపట్టాలి

నాగర్‌కర్నూల్ రూరల్: మండలంలోని శిథిలావస్థకు చేరిన వివిధ పాఠశాలలకు మరమ్మతు చేయాలని బీఎస్ఎఫ్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని దేశిటిక్యాల పాఠశాలను, అక్కడి అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. పాఠశాలలో పైకప్పు పెచ్చులూడిపడి నీరు కారుతుందని, ఫలితంగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తక్షణం మరమ్మతు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మధు, కృష్ణ, బాలరాజు, రాములు, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

బీఎల్‌ఓలతో సమీక్ష

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం వద్ద ఎన్నికల అధికారి, డిప్యూటీ తహసీల్దార్ సమద్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని బీఎల్‌ఓలకు ఓటర్ నమోదు, తొలగింపుపై అవగాహన కల్పించారు. గ్రామాలలో 18 ఏళ్లు నిండిన వారికి ఓటరుగా నమోదు చేయించాలన్నారు. మరణించిన వారి ఓటును ఏవిధంగా తొలగించాలనే అంశంపై వివరించారు. కార్యక్రమంలో డీటీలు లక్ష్మీకాంత్, శ్రీనివాస్, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

వెల్దండ: మండలంలోని నారాయణపూర్‌తండాలో కొత్తగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయ నిర్మాణానికి జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్ సోమవారం రూ.25వేల విరాళాన్ని సర్పంచ్ అంజినాయక్‌కు అందజేశారు. దేవాలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో కంటోనిపల్లి సర్పంచ్ రామకృష్ణ, రవీందర్‌రావు, రామస్వామి తదితరులు ఉన్నారు.

ఉద్యమం తప్పదు

అచ్చంపేట రూరల్: ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం తప్పదని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సూర్య శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. సోమవారం పట్టణంలో పీఆర్‌టీయూ వారోత్సవాల సందర్భంగా సభ్యత్వ నమోదును ప్రారంభించారు. పీఆర్‌సీ కమిటీని వెంటనే నియమించాలని, ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య కార్డులను అన్ని కార్పొరేట్ ఆస్పత్రుల్లో చెల్లుబాటు అయ్యేలా చూడాలన్నారు. పెండింగ్ బిల్లులు, బకాయిలను ఈనెలాఖరులోగా చెల్లించాలన్నారు. మండలంలోని పలు పాఠశాలలోని ఉపాధ్యాయులచే సభ్యత్వ నమోదు చేపట్టారు.

వృక్షసంపదను కాపాడాలి




కల్వకుర్తి టౌన్: వృక్షసంపదను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆర్టీసీ మాజీ ఈడీ నాఘవేందర్ అన్నారు. సోమవారం స్థానిక డిపో ఆవరణలో డీఎం శ్రీకాంత్‌తో కలిసి మొక్కలను నాటారు. అనంతరం ఆయన మట్లాడుతూ ఈడీగా ఉద్యోగ విరమణ పొందిన తర్వాత వృక్షసంస్థను స్థాపించి రాష్ట్రంలోని అన్ని డిపోలలో ఖాళీ ఉన్నచోట్ల మొక్కలను నాటుతున్నానని తెలిపారు. మానవాళి మనుగడలో వృక్షసంపద చాలా ప్రాముఖ్యాన్ని చోటు చేసుకుందని, మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి పెద్దవిగా అయ్యే వరకు కాపాడాలని ఆయన ఆర్టీసీ సిబ్బందికి సూచించారు. మొదటగా ఆర్టీసీ డిపోలోని ఖాళీస్థలాలలో చేపట్టిన కార్యక్రమాన్ని రాష్ట్రమంతా మొక్కలను నాటేందుకు సంస్థ తరపున కృషిచేస్తామని తెలిపారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

చారకొండ: పంచాయతీలకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం మొక్కలు నాటి, వాటి సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ జయసుధ అన్నారు. సోమవారం మండలంలోని తిమ్మాయిపల్లి, జూపల్లిలో హరితహారంలో భాగంగా నాటుతున్నా మొక్కలను పరిశీలించారు.
ఉప్పునుంతల: ముసురు వర్షాలు పడుతున్నందున గ్రామాల్లో ఈజీఎస్ సిబ్బంది, కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధతో హరితహారంలో నిర్దేశించిన మొక్కలు నాటే పనులు పూర్తిచేయించాలని ఎంపీడీఓ లక్ష్మణ్‌రావు సూచించారు. సోమవారం మండలంలోని లత్తీపూర్ శివారులో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎంపీడీఓ పరిశీలించారు.
వెల్దండ: హరితహారంలో నాటిన ప్రతి మొక్కను కాపాడుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని రాఘయపల్లి, కుప్పగండ్ల, కేస్లీతండా, తిమ్మినోనిపల్లిలో హరితహారం మొక్కలను పరిశీలించారు.
తాడూరు: పల్లెప్రకృతి వనాల్లో నాటిన మొక్కలను ఎండిపోకుండా సంరక్షించాలని ఎంపీడీఓ గంగమోహన్ పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం మండలంలోని ఆకునెల్లికుదురు, యాదిరెడ్డిపల్లి, గ్రామాలను సందర్శించారు.

మణిపూర్ ఘటనలకు ప్రధానిదే బాధ్యత



నాగర్‌కర్నూల్‌రూరల్: మణిపూర్‌లో నాలుగు నెలల నుంచి శాంతిభద్రతలు క్షీణించి సుమారు 200 మంది ప్రాణాలు పోయినా ప్రధానమంత్రి నరేంద్రమోదీ మౌనం వహించడం సిగ్గుచేటని, ఈ మారణహోమానికి ప్రధాని బాధ్యత వహించాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందికొండ గీత డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఆమె మాట్లాడుతూ మణిపూర్‌లో చోటు చేసుకుంటున్న ఘోరాలు యావత్ దేశాన్ని కుదింపచేశాయని, అక్కడి కుకీ గిరిజన మహిళలపై సామూహిక అత్యాచారం చేసి వారిని నగ్నంగా ఊరేగించి ముగ్గురు మహిళలను హత్య చేసిన కిరాతకం అనాగరికతకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, అమిత్‌షాలే పూర్తి బాధ్యత వహించాలన్నారు.
బీఎస్పీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ఇన్‌చార్జ్ కొత్తపల్లి కుమార్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.
కొల్లాపూర్: మణిపూర్‌లో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు కేంద్రం చర్యలు చేపట్టాలని సీపీఎం ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ చౌరస్తాలో డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివవర్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారాసింగ్‌లు మాట్లాడారు.
తెలకపల్లి: మణిపూర్ ఘటనపై సోమవారం మండల కేంద్రంలో బీఎస్పీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. మహిళలకు సామాజిక గౌరవం లేకపోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో వెంకటరమణ, విజయ, చిట్టెమ్మ, శాంతమ్మ, లక్ష్మమ్మ, రేణుక, మణెమ్మ, ఎల్లమ్మ, అలివేల, ఈదమ్మ, లలిత తదితరులు పాల్గొన్నారు.
కొల్లాపూర్: పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను బీఎస్పీ నాయకులు దహనం చేశారు. కార్యక్రమంలో సత్యనారాయణగౌడ్, ప్రకాష్, బాలకృష్ణుడు, దేవుని రాజు, కృష్ణ, విధాత, కురుమయ్య, దాసు, రాకేష్ తదితరులున్నారు.